విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 14, ఫిబ్రవరి 2024 4 పేజీలు

ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి విజయీభవ యాత్ర విజయవంతం

ఎమ్మెల్యే మేకపాటికి ఘన స్వాగతం పలికిన వైసిపి నాయకులు, కార్యకర్తలు...

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు..

విశాలాంధ్ర -మర్రిపాడు : మండల కేంద్రమైన మర్రిపాడులో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మంగళ వారం చేపట్టిన విజయీభవ యాత్ర విజయవంతంగా సాగింది. మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, మహిళలు కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికారు. ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదనంతరం మూడు లక్షల రూపాయలతో నిర్మించిన బస్ షెల్టర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మాజీ కన్వీనర్

2

రూ.374 కోట్లతో జిల్లా పరిషత్ బడ్జెట్ ఆమోదం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : 2024-25 సంవత్సరాలకు సంబంధించి 374కోట్ల రూపాయలతో జిల్లా పరిషత్ అంచనాల బడ్జెట్ ఆమోదించి నట్టు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ చెప్పారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 2024- 2025 సంవత్సరాలకు బడ్జెట్ సంబంధించి జిల్లా పరిషత్ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగాజిల్లా పరిషత్ చైర్ పర్సన్ ప్రవేశపెట్టిన అంచనాల బడ్జెట్ ను సభ్యులు ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ 2023-24 సంవత్సర సవరణ బడ్జెట్, 2024- 25 సంవత్సరపు అంచనాల బడ్జెట్ ను ఈ సమావేశంలో సభ్యులు ఆమోదించారు. 2022-2023 సంవత్సరం నికరములు 157కోట్ల 89లక్షల 5వేల479 రూపాయలు కాగా దానిలో 161కోట్ల 5లక్షల2వేల109 రూపాయలుగా ఉన్నాయి. 2023-2024 సంవత్సరం బడ్జెట్ అంచనాలు 366కోట్ల 89లక్షల65 వేల440 రూపాయలు కాగా వ్యయం 326 కోట్ల 36లక్షల91వేల300 రూపాయలుగా ఉంది. 2023-2024 సవరణ అంచనాలు రూ.348 కోట్ల 20లక్షల 48వేల30 రూపాయలు కాగా వ్యయం 281కోట్ల 25లక్షల70వేల 200రూపాయలు ఉన్నాయి. 2024-2025 బడ్జెట్ అంచనాలు 374కోట్ల 43లక్షల 4వేల480రూపాయలు కాగా వ్యయం297కోట్ల రూపాయల41లక్షల48వేల 290రూపాయలతో ఆమోదించారు. జిల్లా పరిషత్ సమావేశ ఆమోదించిన బడ్జెట్ ను జిల్లా ఇన్ ఛార్జి మంత్రి జిల్లా మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లి నిధులు సాధించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో సాగునీటి అవసరాల కోసం సోమశిల హై లెవెల్ కెనాల్ నిర్మాణం పూర్తి చేయడానికి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటా మన్నారు. అలాగే

2

నెల్లూరు నుండి పల్నాడుకు మాజీ మంత్రి అనిల్ పయనం.!

జగన్‌కోసం సైనికుడిలా పనిచేస్తా... నరసరావుపేట ఎంపీగా పోటీ ..అనిల్‌కుమార్ యాదవ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: మాజీ మంత్రినెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ తన 15 ఏళ్ల రాజకీయ జీవితాన్ని ఇచ్చిన నెల్లూరు సిటీ నియోజకవర్గాన్ని వదిలి నేడు నరసరావు పేట పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేసేందుకు పయనమవుతున్నారు. ఈ సందర్భంగా మంగళవారం నెల్లూరు లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తొలిత తన రాజకీయ జీవితాన్ని నెల్లూరు నగరంలోని కార్పొరేషన్‌లో కార్పొరేటర్‌గా ప్రారంభించానన్నారు. అనంతరం2009 నుంచి మూడు సార్లు నెల్లూరు సిటీ నుంచి పోటీ చేశాను. మొదటిసారి కొద్దిగా ఓడిపోయినా.రెండుసార్లు విజయం సాధించానన్నారు. ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొన్నాను. కష్టకాలంలో నా వెంట ఉన్న వారి రుణాన్ని తీర్చుకోలేను. జగన్ కోసం సైనికుడిలా పని చేస్తానని ఆయన ఎక్కడ పోటీ చేయమంటే అక్కడ పోటీ చేస్తా అన్నారు. అందులో భాగంగానే నేడు నరసరావుపేటకు వెళుతున్నట్లు తెలిపారు. అక్కడ ఉన్న ఎమ్మెల్యేలు అందరూ నాకు సన్నిహితులేనని, అంతా కలిసికట్టుగా పని చేస్తామన్నారు. ఈ ప్రాంతం అన్నీ నాకు ఇచ్చింది. వీరి దీవెనల వల్లే నరసరావుపేటలోకూడా రాణిస్తానని తెలిపారు. నాకు ఎవరిమీదా కక్ష్య లేదుకొన్ని మీడియాలలో నాకు వ్యతిరేకంగా రాశారు. అయినానేనుఎవరి మీదా బాధ పడను. నాకు ఎందరో సహకరించారు. వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా నెల్లూరు సిటీకి అభ్యర్థిగా మైనారిటీకి జగన్ అవకాశం కల్పించారు, అభ్యర్థిని గెలిపించి జగన్మోహన్ రెడ్డి ముందు నిలబెట్టవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఒకరిద్దరు నాయకులు వెళ్లినా ఇబ్బంది లేదు. పార్టీ ఏమీబలహీన పడదు. కొత్త వారిని తీసుకు వస్తాం. నేత మారినప్పుడు కొందరు వెళ్లడం సహజమేనన్నారు. నెల్లూరు వదిలివెళుతున్నందుకు బాధగా ఉన్నా..ఎవరికీ దొరకని అవకాశం నాకు లభించిందన్నారు. బుధవారంసాయంత్రం నరసరావుపేటలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటా అన్నారు. 2014లో జంగా కృష్ణ మూర్తికి టికెట్ ఇచ్చి,అక్కడ ఓడిపోతే ఎంఎల్ సి పదవిని ఇచ్చారు. నరసరావుపేట నుంచి ఎం.పి.గాపోటీ చేయమని కృష్ణ మూర్తికి కూడా చెప్పారు. ఆయన కాదన్నప్పుడే నాకు అవకాశం ఇచ్చారు. టిడిపి ఎంత మంది బీసీనేతలకు టికెట్లు ఇస్తుందో చూడాలి. ప్రకాశం, బాపట్ల, నెల్లూరు,తిరుపతి, జిల్లాల్లో బిసి.లలో ఎవరికైనా టిడిపి టికెట్ ఇచ్చిందా అని ప్రశ్నించారు. జగన్ ద్వారా బాగా సంపాదించుకొని మళ్లీ ఆయనను విమర్శించడం కొంత మందికి ఫ్యాషన్‌గా మారిందన్నారు. జగన్ మోహన్ రెడ్డిని నిజంగా అభిమానించేవారు పార్టీ మారరన్నారు. ఈసారి ఎన్నికల్లో నెల్లూరుసిటీ నుంచి మైనార్టీకి చెందిన ఖలీల్ వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తారని ఆయనను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నెల్లూరు నగర అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి పలువురు వైసిపిదీ చెందిన కార్పొరేటర్లు పాల్గొన్నారు.

నెల్లూరు అపోలోకు బెస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అవార్డు

ఏపీ చరిత్రలో అవార్డు అందుకున్న తొలి హాస్పిటల్ అపోలో

- ముంబైలో అందుకున్న డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ కు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇప్పటి వరకూ ఏ హాస్పిటల్ అందుకోని జాతీయ స్థాయి బెస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అవార్డును సొంతం చేసుకుంది. భారతదేశ వైద్య రంగంలో అత్యుత్తమైన సేవలను అందించే హాస్పిటల్స్‌ను గుర్తించి అవార్డులు అందజేసే మెడికల్ అలర్ట్స్ సంస్థ ఈ అవార్డును అందజేసింది. ముంబై కేం ద్రంగా సేవలను అందించే మెడికల్ అలర్ట్స్ సంస్థ ప్రతీ ఏడాది జాతీయ స్థాయిలో అత్యుత్తమ వైద్య సేవలను అందించే హాస్పిటల్స్ ను గుర్తించి వివిధ విభాగాల్లో అవార్డులను ప్రధానం చేస్తుంది. న్యూ ఇండియా అష్యూ రెన్స్ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ ఈ అవార్డులను స్పాన్సర్ చేస్తుంది. అను భవజ్ఞులైన వైద్యులు, విజయవంతమైన శస్త్ర చికిత్సల సంఖ్య, సాంకేతిక పరంగా రోగుల యొక్క సంతృప్తి ఆధారంగా మెడికల్ అలర్ట్స్ సంస్థ హాస్పిటల్స్‌కు అవార్డులను ప్రధానం చేస్తుంది. ఈ క్రమంలో నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ జాతీయ స్థాయి బెస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అవార్డుకు ఎంపికైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకూ ఏ హాస్పిటల్ ఈ అవార్డుకు ఎంపిక కాలేదు. మొట్ట మొదటి సారిగా నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ ఎంపికైంది. ఈనెల 2వ తేదీనా ముంబైలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో అపోలో హాస్పి టల్స్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్ పాల్గొని, జాతీయ స్థాయి బెస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్అవార్డునుఅందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం నెల్లూరులోని అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో జరిగిన మీడియా సమావేశంలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్, యూనిట్

2

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా

పోరాటానికి ఉద్యోగులు సిద్ధం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణసమితి ,నెల్లూరు జిల్లా కార్యవర్గ సమావేశము శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరుజిల్లా జె ఏ సీ చైర్మన్ మన్నేపల్లి పెంచలరావు అధ్యక్షతన మంగళవారం నెల్లూరులోనిఎన్జీవో హోం లో జరిగింది. ఈసందర్భంగా పెంచలరావు మాట్లాడుతూ సోమవారం సాయంత్రం ఉద్యోగుల సమస్యలపై మంత్రి వర్గ ఉప సంఘం జరిపిన చర్చలు సానుకూలంగా లేనందున ముందుగా రాష్ట్ర జెఏసీ అనుకున్న ప్రకారం నెల్లూరు జిల్లాలోని అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమ కార్యాచరణ ప్రకారంనేటి నుంచి ఉద్యమంలోకి వెళుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు రావలసినఆర్థికపరమైనసమస్యలు3 సంవత్సరాల నుండి ఆగిపోయిన సరెండర్ లీవ్ వెంటనే విడుదల చేయాలని,ఐ ఆర్ 30 శాతం వెంటనే ప్రకటించాలని,కాంట్రాక్టు ఉద్యోగుల విషయంలో ముఖ్య మంత్రి ఇచ్చిన మాట ప్రకారం క్రమబద్ధీకరణ ప్రక్రియను వెంటనే పూర్తి చేసి ఆలస్యం చేయకుండా వెంటనే రెగ్యులరైజ్ చేయాలని,మేము దాచుకున్నజిపిఎఫ్ఏపీజిఎల్ఐ డబ్బులు వెంటనేవిడుదల,చేయాలని డిమాండ్ చేస్తున్నామనిరాష్ట్రజేఏసీ పిలుపు ప్రకారం బుధవారం ఉద్యోగ ఉపాధ్యా యులు నల్ల బ్యాడ్జీలు ధరించి

2

విద్యారంగంలోని సౌలభ్యాలను ఉడగొట్టడం తగదు

ఎస్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వేలాది ఉపాధ్యాయ పోస్టులకు మంగళం పాడిన రాష్ట్ర ప్రభుత్వం, మరొక దుర్మార్గమైన ఆలోచనతో అప్రెంటిస్ విధానంతో టీచర్ల నియామకాన్ని చేపడతామని ప్రకటించడానికి ఎస్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఎస్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ దుయ్య పట్టారు. నెల్లూరులోని రామకోటయ్య భవన్లో నెల్లూరు జిల్లా ఎస్టియు 77వ జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గంటామోహన్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్య మంత్రి హామీలను తుంగలో తొక్కి ఇప్పుడు వేధింపు ధోరణిలో వ్యవహరించడం సరికాదన్నారు. అధికారం చేపట్టిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పిన ఈ ముఖ్యమంత్రి రద్దు చేయకపోగా జిపిఎస్ భూతాన్ని ప్రవేశ పెట్టడం చాలా దారుణమని ఆయన అన్నారు. వేతన సవరణ, కరువు భత్యం, గురించి అసలు మాట్లాడే మూసే లేదని, ఏకోపాధ్యాయ పాఠశాలలో టీచర్లు ఎదుర్కొంటున్నటువంటి సమస్య వర్ణనాతీతమని గంట మోహన్ అన్నారు. ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి అశోక్ బాబు మాట్లాడుతూ ఉద్యోగుల జీతాల నుండి పొదుపు చేసుకున్న పిఎఫ్‌ను ఏపీ జిఎల్ఐ మొత్తాలకు ఈ ప్రభుత్వంలో భద్రత లేకుండా పోయిందని విమర్శించారు. ఎస్ టి యు నెల్లూరు జిల్లా అధ్యక్షులు జి రాజ మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా

2

నెల్లూరు అపోలోకు బెస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అవార్డు

(మొదటి పేజీ తరువాయి)

హెడ్ బాలరాజు మాట్లాడారు. నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌కు జాతీయ స్థాయి అవార్డు దక్కడం ఆనందంగా ఉందన్నారు. ఏపి రాష్ట్ర చరిత్రలో ఈ ఘనత ఇప్పటి వరకు ఎవ్వరికీ దక్క లేదని ఒక్క అపోలో హాస్పిటల్‌కు మాత్రమే దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. మెట్రో నగరాలకు ధీటుగా నెల్లూరు అపోలో హాస్పిటల్ లోని అన్నీ విభాగాలకు అనుభవజ్ఞులైన వైద్యులు ఉన్నారని, మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా అత్యుత్తమైన వైద్య పరికరాలు తమ హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నాయన్నారు. దేశ స్థాయిలో ఎక్కడా లేని విధంగా నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో అనేక క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించినట్లు తెలియజేశారు. అత్యుత్తమ వైద్య సేవలను అందించడమే కాకుండా రోగులు సంతృప్తి పడే విధంగా తమ వైద్య సిబ్బంది తమ సేవలను అందిస్తున్నారని, అవార్డు రావడానికి కారణమైన వైద్యులు, వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

విద్యారంగంలోని సౌలభ్యాలను ఉడగొట్టడం తగదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శి అప్పన ఏడుకొండలు,ఆర్థిక కార్యదర్శి నరసింహం, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ లతోపాటు వివిధ మండలాలకు చెందిన అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఎస్టియు నెల్లూరు జిల్లా కమిటీని నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నది పరిశీలకులుగా గంట మోహన్ వ్యవహరించగా జిల్లా కమిటీ నూతన అధ్యక్షుడిగా వై అశోక్ బాబు(వివి పాలెం) ప్రధాన కార్యదర్శిగా జి రాజ్ మనోహర్(నెల్లూరు అర్బన్) ఆర్థిక కార్యదర్శిగా కె నరసింహం (టీపి గూడూరు), రాష్ట్రకౌన్సిల్ సభ్యులుగా అప్పన ఏడుకొండలు, పి కృష్ణయ్య, కె కృష్ణ, డి మహేష్ బాబు లతోపాటు మిగిలిన కార్యవర్గ సభ్యులందరినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రూ.374 కోట్లతో జిల్లా పరిషత్ బడ్జెట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో వెనుకబడి ప్రాంతాలైన ఉదయగిరి ఆత్మకూరు ప్రాంతాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.ఇటీవలే ఉదయగిరి ప్రాంతంలో 1కోటి 20లక్ష రూపాయలతో ఎనిమిది త్రాగునీటి ఆర్వో ప్లాంట్లను మంజూరు చేశామని అని చెప్పారు. జిల్లాలోవికలాంగులకు అవసరమైన మూడు చక్రాల వాహనాలు జిల్లా పరిషత్ నుండి మంజూరు చేస్తామని ఈ సందర్భంగా ఆమె చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు పూర్తి చేసిన వాటికి బిల్లులు చెల్లించ డానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ సీఈఓను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో చిరంజీవి, జడ్పిటిసిలు,ఎంపీపీలు పాల్గొన్నారు.

అధికార పక్షం మనమే, ప్రతిపక్షమూ మనమే

విశాలాంధ్ర-ముద్దుకూరు : మండలంలో ఎంపిటీసీ సభ్యులందరూ అధికార పక్షానికి చెందిన వారే అయినందున సమావేశంలో అధికార పక్షము మనమే, ప్రతిపక్షము మనమే అని మండల పరిషత్ సమావేశంలో మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ పోలిరెడ్డి చిన్నపరెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిషత్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సహకారంతోమండలంలో పార్టీ కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి ఆశీస్సులతో ఇప్పటికే 99 శాతం అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. మిగిలిన పనులు ఉన్నట్లయితే మండల పరిషత్ గ్రాంట్ లో గాని, పంచాయతీ నిధులతో గాని మిగిలిపోయిన పనులను నాయకులు కార్యకర్తలు చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర హార్టికల్చర్ యూనివర్సిటీ కమిటీ సభ్యులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమావేశానికి అన్ని శాఖల అధికారులకు హాజరు కాకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు.

జేవీవీ ఆధ్వర్యంలో సైన్స్ కళాజాతా

విశాలాంధ్ర - కావలి : రాష్ట్ర స్థాయిలో సైన్స్ కళాజాత కార్యక్రమంలో భాగంగా స్థానిక బాపూజీ నగర్ విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గొప్ప సాంస్కృతిక ప్రదర్శన మంగళవారం నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరై, మూఢనమ్మకాలతో మాయ మాటలతో జనాన్ని మోసం చేసే దొంగ బాబాలు చేసే పనులు, మంత్ర తంత్రాలను నమ్మక శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకునేందుకు ఈ కళాజాతా ఎంతో ఉపయోగకరం అని జేవీవీ కావలి గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, కార్యదర్శి హరనాథ్, జిల్లా బాధ్యులు జానకిరామ్ పేర్కొన్నారు. కళాజాతాను జేవీవీ రాష్ట్ర కార్యదర్శి మురళీధర్ నడిపించగా, కళాజాతా మేనేజర్ గా త్రిమూర్తులు వ్యవహరించారు . నృత్యాలు, బృంద గానాలు, రూపకాలు, నాటికలు, మేజిక్ ప్రదర్శన విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి కరస్పాండెంట్ రమణయ్య, జేవీవీ ఉపాధ్యక్షురాలు సి. శారద, జి.కళ్యాణి, జాన్, గాయకులు రమణయ్య పాల్గొన్నారు.

బీసీలకు ఎమ్మెల్యే స్థానాలు కేటాయించిన వారికే మద్దతు

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తోనే బీసీలకు న్యాయమన్న రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు

వైసీపీ కంటే ఒక సీటు అదనంగానే టిడిపిలో ప్రకటిస్తామని పేర్కొన్న టిడిపి నేతలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీసీలకు ఎవరైతే అసెంబ్లీ స్థానాలు కేటాయిస్తారో బీసీ సంఘాలన్నీ ఐక్యంగా వారి విజయానికి కృషి చేయాలని బీసీల సామాజిక రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించారు. నెల్లూరు నగరంలోని శ్రీ రామచంద్ర కళ్యాణమండపంలో మంగళవారం బిసి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల నేతలు, బీసీ సంఘాలు నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలోనే బీసీలకు సముచిత న్యాయం దక్కిందని గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో బీసీలకు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ స్థానాలు ఎన్ని కేటాయించారో వివరించారు. అలాగే బీసీలకు అభివృద్ధి కోసం అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలను ఆయన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రస్తావించారు. అనంతరం టిడిపి నేతలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ అని బీసీల రాజకీయ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ చేసిన కృషిని గుర్తు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కంటే తెలుగుదేశం పార్టీ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఒకటి రెండు స్థానాలు అదనంగానే ఇస్తుందని స్పష్టం చేశారు. బిసి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓట్టూరు సంపత్ రాజు యాదవ్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు ఎమ్మెల్యే స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు కొన్ని బీసీలలో ఉన్న కొన్ని కులాలు అసెంబ్లీ ముఖం కూడా చూడలేదని ఆ వర్గాల నుంచి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు రామరాజు, బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు నాగేంద్ర , బీజేవైఎం నేత మొగరాల సురేష్, మాజీ జెడ్పీ చైర్మన్ చెంచల్ బాబు యాదవ్, బొమ్మి సురేంద్ర, పి ఎల్ రావు,

బీసీవైపీ పార్టీ ప్రతినిధి ఎస్ ఎస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నుంచి కనకట్ల రఘురాం ముదిరాజ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఓట్టూరు సుధాకర్, బీసీ నేత కేవీ శేషయ్య, బీసీ నేతలు దేవరాల సుబ్రహ్మణ్యం , జనార్దన్, కిషోర్, బీఎస్పీ నుంచి జానకిరామ్ యాదవ్, సమాజ్ వాదీ పార్టీ నుంచి దినేష్, పద్మశాలి సంఘం నుంచి సురేష్, బాలాజీ, వడ్డెర సంఘం నుంచి బెల్లంకొండ చిన్నయ్య బెల్లంకొండ వడ్డెర సంఘం నుంచి బెల్లంకొండ చిన్నయ్య బెల్లంకొండ వడ్డెర సంఘం నుంచి బెల్లంకొండ చిన్నయ్య , బెల్లంకొండ శ్రీనివాసులు, బెస్త సంఘం నుంచి విజయమ్మ, పోలిశెట్టి, బొందిలి సంఘం నుంచి తరుణ్, నాయి బ్రాహ్మణ సంఘం నుంచి కిన్నెర మాలకొండయ్య, శ్రీకుమార్, మొదలియార్ నుంచి రామచంద్రయ్య, బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి మాల్యాద్రి, గౌడ సంఘం నుంచి జానా రామచంద్రయ్య, చేనేత సంఘాల నుంచి కేవీ శేషయ్య, వెంకట రమణయ్యా, తదితరులు పాల్గొన్నారు

సాదా శీదాగా మండల మీట్

విశాలాంధ్ర -మనుబోలు : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం ఎంపీపీ గుండాల వజ్రమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశంసాదా సీదాగా జరిగింది.ఈ సమావేశంలో కొందరు ఎంపీటీసీలు సర్పంచులు గైర్హాజరు పైన వైస్ ఎంపీపీ తిక్కవరపు వెంకటరమణారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సర్పంచులు ఎంపీటీసీలుఈసారి జరిగే మండల మీట్లో తప్పక హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కొత్త తాసిల్దార్, చిరంజీవి. కొత్తగా వచ్చిన డాక్టర్ మోసినా సుల్తానా ఈ సమావేశంలో పాల్గొనడం విశేషం. ఈ సమావేశంలోఎంపీపీ గుండాల వజ్రమ్మ. హౌసింగ్ ఏఈ రవికుమార్ ఇరిగేషన్ %రాజు% వేమారెడ్డి. ట్రాన్స్కో ఏఇ నాగార్జున. మహాత్మా గాంధీ ఉపాధి హామీఏపీఓ రాజమ్మ.%ఈ=% క్రాంతి పథకం ఏపీఎం వనజాక్షి. అంగన్వాడి సూపర్వైజర్ సిహెచ్ రమణమ్మ. కో ఆప్షన్ సభ్యులు ఎస్కే నాగూర్ తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు దువ్వూరు రాజేశ్వరి. లక్ష్మీనారాయణ రెడ్డి.గుండాల శిరీష. రాగయ్య. పంచాయతీ కార్యదర్శులు ఆత్మకూరు వెంకటరమణయ్య. సోనీ. రాజేశ్వరి. పవన్. అనిత. కృష్ణవేణి. విమల. గూడూరు ఆర్టీసీఅడిషనల్ డిపో క్లర్క్ నాగరాజు.సర్పంచులు తిక్కవరపు వెంకటేశ్వర రెడ్డి.కర్యావుల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటానికి ఉద్యోగులు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

విధులకు హాజరగుట,తాలుకా స్థాయిలో తహసిల్దార్లకు,డివిజన్ స్థాయిలోసబ్ కలెక్టర్లకు,జిల్లా స్థాయిలోజిల్లా కలెక్టర్కి మెమోరాండం సమర్పించుట,గురు,శుక్ర వారములలో నల్ల బ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయములో పాఠశాలల యందు తాలుకా జిల్లా స్థాయి కార్యాలయాలలో నిరసన కార్యక్రమాలు, అలాగే 17వ తేదీ తాలుకా జిల్లా ప్రధాన కార్య స్థానాలలో ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు ర్యాలీలతో కూడిన ధర్నా కార్యక్రమాలు చేపట్టాలని అనంతరం ఈనెల 20వ తేదీ జిల్లా కలెక్టర్ కార్యాల యాలఎదుట్యాలి, ధర్నా చేపట్టాలని ఈనెల 27వ తేదీ చలో విజయ వాడ కార్యక్రమం చేపట్టడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ఉపాధ్యాయ సంఘ నాయకులు ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రముమలో జిల్లా జే ఏ సీ కన్వీనర్యాయుడు వెంకటస్వామి, ఆర్ టీసీఎస్ఎం యు నాయకులు శ్రీనివాసులు,ఐసీడిఎస్ నుంచి ఎన్ గిరిదర్,బీటీఏ నుండి వేణుగోపాల్, యుటీఎఫ్ నుండి శర్మ,వెంకట శేషులు,ఎపిటీఎఫ్ సుబ్బారెడ్డి,డాక్టర్స్ అసోసియేషన్ నుండి డాక్టర్ అమరేంద్ర నాథ్ రెడ్డి,రాష్ట్ర ఆరోగ్య పర్యవేక్షకులు బి వెంకటేశ్వర్లు,ట్రెజరీ అసోసియేషన్ నుండి కిరణ్,పంచాయత్ సెక్రటరీస్ నుండి శ్రీధర్ చౌదరి,స్టాఫ్ నర్సుల అసోసియేషన్ వరలక్ష్మి,అగ్రికల్చర్ నుండి శ్రీధర్,పెన్షనర్లు నుండి నరసింహ మూర్తి, రాష్ట్ర బధిరుల అధ్యక్షులు వీ కుమార్,పీ ఆర్ టీ యు నుండి తిరుమలయ్య,జిల్లా పరిషత్ నుండి పెంచలయ్య జే ఏ సీ వైస్ చైర్మన్ ఈదురు విజయ కుమార్,ఏ ఎన్ ఎం అసోసియేషన్ నుండి కరుణమ్మ,ఇరిగేషన్ ఎన్ జీ ఓస్ అసోసియేషన్ నుండి డీ మార్కండేయులు,జిల్లా నాయకులుసహాధ్యక్షులు ఆంజనేయ వర్మ,ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ,సువర్ణ,రాష్ట్ర వైస్ చైర్ పర్సన్ స్వర్ణలత,కృష్ణ కుమార్,కృష్ణమ రాజు,రాజేంద్ర ప్రసాద్,నగర అధ్యక్షులు రామకృష్ణ ,నెల్లూరు జిల్లాలోని అన్ని తాలుకాల అధ్యక్ష కార్యదర్శులు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి విజయీభవ యాత్ర విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

గంగవరపు శ్రీనివాసులు నాయుడు,భీమవరం సొసైటీ అధ్యక్షులు సోమల మాధవరెడ్డి ఆధ్వర్యంలోభారీ బైక్ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని గజమాలతో సత్కరించి, అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. మిక్స్ కాలనీలో ఐదు లక్షల ఎంపీ నిధులతో త్రాగునీటి కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. 76.01లక్షల ప్రతి ఇంటికి కుళాయి ద్వారా రక్షిత త్రాగునీటి పథకంను,70లక్షల అంతర్గత సిమెంట్ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 40 లక్షలతో గ్రామ సచివాలయభవనం,21.80లక్షలు తో వ్యవసాయ ఉత్పత్తుల భవనము,17.67 పాలకేంద్ర భవనమును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయినప్పటి నుంచి నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ప్రధానంగా రెవెన్యూ సమస్యలను గుర్తించడం జరిగిందని వాటిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించినా.. ఇంకా కొన్ని మిగిలి ఉన్నాయని రాబోయే రోజుల్లో వాటన్నిటిని పరిష్కరిస్తామని చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని అన్నారు. సొంత నిధులతో ఆత్మకూర్ బస్టాండ్ ను నిర్మించడం జరిగిందని ఇవన్నీ మీ అందరి ఆశీస్సులతో సాధ్యమైందని రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే గా మళ్ళీ గెలిపించి ఇంకా మంచి చేసే అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రతిపక్ష నాయకుల అబద్ధపు మాటలు నమ్మి మోసపోవద్దని, మీ ఇంట్లో మీకు మంచి జరిగి ఉంటే వైఎస్ఆర్సిపి పార్టీకి ఓటు వేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చెబుతున్న మాటను ప్రజలకు గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో ఎన్నెన్నో అబద్ధపు పుకార్లు సృష్టిస్తారని అవి పట్టించుకోవాల్సిన అవసరం లేదని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అందరికీ పథకాలు అందిస్తూ, రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ప్రజల చల్లని దీవెనలతో ఎన్ని కష్టాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురైన వాటన్నిటిని అధిగమించి ప్రభుత్వాన్ని ముందుకు నడుపుతున్న సీఎం జగన్‌కు అండగా నిలవాలని ప్రజలనుకోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, జె సి ఎస్ కన్వీనర్ సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు, మౌలాలి,నారాయణస్వామి,కొప్పోలు వెంకటేశ్వర్లు, వైసిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి వచ్చారు...ఇంటికి ఉడాయించారు

సచివాలయ సిబ్బంది తీరుపై విమర్శల వెల్లువ

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలో కొంత మంది సచివాలయ సిబ్బంది విధులకు డుమ్మా కొడుతున్నారు. మండల కేంద్రమైన ఉలవపాడులోని ఎం ఆర్ ఓ కార్యాలయం లో ఎన్నికలకు సంబంధించి బిఓఎల్‌తో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండలంలోని పదహారు సచివాలయ పరిధిలో ఉన్న పలు హోదాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉలవపాడు మండల తసీల్దార్ అధ్యక్షత వహించారు. ఆయన ఎన్నికల కు చెందిన పలు విషయాల పై కూలంకషంగా వివరించి విధుల నిర్వహణ లో ఎలాంటి అలసత్వం వహించవద్దు అని సూచించారు. అయితే సిబ్బంది మాత్రం అదే అదునుగా మధ్యాహ్నం సుమారు 12.30 సమయంలో సమావేశం ముగిసిన తరువాత సచివాలయాలకి గాని ఫీల్డ్ మీదకు గాని వెళ్లకుండా కొందరు ఇళ్లకు వెళ్లిపోయారు. వీరి కోసం సచివాలయాల దగ్గర పలువురు రెస్ట్రేషన్ ల కోసం వేచి ఉండి చేసేది ఏమి లేక తిరిగి వెళ్లిపోయారు. సిబ్బంది ని గాడిలో పెట్టడం లో అధికారులు విఫలం అయ్యారు అనే వాదన వినిపిస్తోంది. అధికారుల మధ్య ఉన్న సమన్వయ లోపం తోసిబ్బంది విధుల నుండి తప్పించుకొని చక్కగా తిరుగు తున్నారు ఇకనైనా అధికారులు చర్యలు చేపట్టి చర్యలు తీసుకోక పోతే మండలం లో సాధారణ పరిపాలన వ్యవస్థ దెబ్బతింటుంది.

సమ్మెకాలపు హామీల అమలుకు మున్సిపల్ కార్మికుల ధర్నా

విశాలాంధ్ర - కావలి : సమ్మె కాలం నాటి హామీలను నెరవేర్చాలని కోరుతూ ఏఐటీయూసీ అనుబంధ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కావలి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి అనంతరం మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లి అంకయ్య మాట్లాడుతూ డ్రైవర్లకు హెల్త్ అలవెన్సులు రూ.6000 అమలు పరచాలని, పండుగ అడ్వాన్సు రూ.1000 అమలు పరచాలని, సమ్మె కాలం వేతనాలు చెల్లించాలని, డైలీ వేజ్ కార్మికులను అప్కాస్‌లో చేర్చాలని, సబ్బులు, కొబ్బరి నూనె, యూనిఫామ్, చెప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి గుంజి కిషోర్, కావలి పట్టణ అధ్యక్షులు ఎండ్లూరి ఆదినారాయణ, కార్యదర్శి తన్నీరు వెంకటేష్, యేసుపోగు ప్రభావతి, విజయ్ కుమార్, రవి, తన్నీరు పద్మ, వెంకటేశ్వర్లు, అంకయ్య, బి.రాజేష్, కార్మికులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందచేసిన ఎమ్మెల్సీ తూమాటి

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని చాకిచర్ల కు చెందిన సుదర్శి వెంకటేశ్వర్లు లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్సకు సంబంధించి రూ.10,00,000ను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసన మండలి సభ్యులు తూమాటి మాధవరావు సిఫార్సు చేసి మంజూరు చేయించారు. లబ్ధిదారుడు చికిత్స నిమిత్తం ప్రస్తుతం తిరుపతిలో ఉన్నందున, మంగళవారం ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు తరపున లబ్దిదారుని బంధువైన సుదర్శి విజయ్ భాస్కర్ సదరు చెక్కును తిరుపతిలో అందజేశారు. ఈ విషయమై, లబ్ధిదారుడు ఎమ్మెల్సీ తూమాటి మాధవరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

కోదండ రామాలయాన్ని సందర్శించిన ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు స్థానిక రెవెన్యూ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ కోదండరామస్వామి ఆలయంలో కందుకూరు శాసనసభ నియోజకవర్గ ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు నాగేశ్వరరావును శాలువాతో సత్కరించుకొని, ఆలయ పూజారి గుంటూరు శ్రీనివాసమూర్తిచే ఆశీర్వచనం గావించారు. ఆలయ పరిసరాలను పరిశీలించి ప్రశాంతమైన వాతావరణంలో ఆలయ నిర్మాణం జరిగి ఉండటం సంతోషదాయకంగా ఉన్నదన్నారు. ఆలయ పురోభి వృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కాకుమాను శ్రీనివాసరావు దామ మల్లికార్జునరావు కోటేశ్వరరావు కంచర్ల గోపికృష్ణ ఆలా ప్రసాదరావు కాకుమాని ఆంజనేయులు శ్రీను అత్తంటి మాల్యాద్రి జమ్మలమడుగు సుబ్రహ్మణ్యం ప్రసాద్ రావు కాలనీలోని మహిళా భక్తులు విరివిగా పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : గ్రామాల్లో సుదీర్ఘకాలంగా, అపరిష్కృతంగా వున్నపనులుపూర్తి చేస్తూ శంకుస్థాపన శిలాఫలకాలు కాకుండా ప్రారంభోత్సవ శిలాఫలకాలు ఆవిష్కరించడం మనసుకు సంతృప్తిగావుందని రాష్ట్రవ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం తోటపల్లిగూడూరు మండల పరిధిలోని పాపిరెడ్డిపాలెం, కోవెరపాలెం గ్రామాల్లో సిమెంటురోడ్లు, డ్రైయిన్లను మంత్రి ప్రారంభించారు. అలాగే కోవెరపాలెంలో జగనన్న ఇళ్లను, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో వున్న పొలాలకు వెళ్లే రహదారిని మంత్రిప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కేవలం శంకుస్థాపన శిలాఫలకాలువేసిపనులువిస్మరించేవారని, అందుకుభిన్నంగా తాము గ్రామాల్లో సుదీర్ఘ కాలంగాపెండింగ్‌లోవున్న అనేక సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామన్నారు. కోవెరపాలెంలో దశాబ్దాలకాలంగా పొలాలకు దారిలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఆసమస్యను పరిష్కరించి నూతనంగా రోడ్డు, బ్రిడ్జినినిర్మించి ప్రారంభించి రైతులకు అండగా నిలిచామన్నారు. అన్నినియోజకవర్గాల్లో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగాఅమలవుతున్నాయని, ఇదేతమ విజయానికినాందిఅని, మళ్లీ అత్యధిక మెజార్టీతోసర్వేపల్లి ఎమ్మెల్యేగా విజయంసాధిస్తానని మంత్రి ధీమావ్యక్తంచేశారు. అన్ని నియోజకవర్గాల్లో కూడా తమ పార్టీ అభ్యర్థులు విజయకేతనం ఎగరవేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తాము చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పెద్దఎత్తున ప్రజలు లబ్ధిపొందారని, అందుకే గ్రామాల్లో తమకు బ్రహ్మరథం పడుతూ ఘనస్వాగతం పలుకుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇదేస్ఫూర్తితో రానున్న రోజుల్లో మరింత ఎక్కువగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

దుర్గంపల్లి పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని దుర్గం పల్లి మండల ప్రజాక్షన్ ప్రాథమిక పాఠశాలను స్థానిక మండల విద్యాధికారి (1)షేక్ మస్తాన్ వలి మంగళవారం తనికే చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యా ర్థులు అభ్యసన పఠన సామర్థ్యాలు నైపుణ్యాలు మధ్యాహ్న భోజనం మనబడి నాడు నేడు పనులను తనిఖీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా ర్థిని విద్యార్థులు పఠన అభ్యసన సామర్థ్యాలు వారి స్థాయి కంటే మిన్నగా ఉన్నాయని ఉపాధ్యాయులను అభినందించారు. పరిసరాలను అన్వయిస్తూ కృత్యాధార బోధన చేయడం పజిల్స్ ద్వారా గణితాన్ని బోధించడం విద్యార్థు లలో సృజనాత్మకత విలువల స్థాయి నైపుణ్యాలు మెరుగుపడతాయని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూస్తూ వారిని ఎలా ఉందని ప్రశ్నించారు ఉందని వారు ఆనందం వ్యక్తపరిచారు జన భోజనం నిర్వాహకులను అభినందించి ప్రతి రోజు మెనూ ప్రకారం భోజనాన్ని సుచిగా రుచిగా తయారు చేయాలని అన్నారు అనంతరం పాఠశాల అన్ని రకాల రికార్డులను తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాఫర్ అహ్మద్ ఉపాధ్యా యుడు వెంకటరెడ్డి పాల్గొన్నారు .

పాలపిట్ట పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే

15

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు ప్రాంత చారిత్రక రాజకీయ సాంస్కృతిక తాత్విక ఆధ్యాత్మిక వైభవాన్ని వివరిస్తూ కిషోర్ రచించిన పాలపిట్ట దీర్ఘ కావ్యం ప్రజల మన్ననలు పొందాలని స్థానిక శాసనసభ్యుడు మానుగుంట మహీధరరెడ్డి అభిలషించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలపిట్ట పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో చారిత్రక నేపథ్యాన్ని చాకచక్యంగా రచయిత తన దీర్ఘ కవిత ద్వారా చెప్పడం అభినందించదగ్గ విషయమన్నారు. కావ్యం ఆవిష్కరణ అయ్యి చదవ డానికి నాకు ఆసక్తి నెలకొంది అని అన్నారు. ఈసందర్భంగా కోడూరి.వసంతరావు, సూరం వేణు గోపాల్ రెడ్డి, రిటైర్డ్ రెవెన్యూ ఆఫీసర్ యం.వి.రమణ, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు కొత్తూరి హరి కోటేశ్వరరావు, దమ్మ చక్ర ఫౌండేషన్ అధ్యక్షుడు ఉపాసకులు గాండ్లహరి ప్రసాద్ భోది, ఎఎడీ మాజీ అధ్యక్షుడు గేరాచిరంజీవి, సీనియర్ అసిస్టెంట్ చంద్రా, రచయిత ముప్పవరపు కిషోర్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల వేతనాల జి. ఓ లను విడుదల చేయాలి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంపుదల చేస్తానని సమ్మె చేస్తున్న సందర్భంలో హామీ ఇవ్వడంతో సమ్మె విరమింప చేయడం జరిగిందని ఆయన ఇప్పటివరకు జీతాల పెంపుదల కు సంబం ధించిన జీవాన్ని విడుదల చేయకపోవడం దారుణమని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాని రవణమ్మ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాల యం వద్ద మున్సిపల్ పారిశుధ్య కార్మికులు నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమం లో పాల్గొన్న సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై. ఆనంద మోహన్ లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేపడితే తమ సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డికి మున్సిపల్ కార్మికుల పట్ల ప్రదర్శిస్తున్న మొండి సరైనది కాదని అన్నారు. వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో తిరిగి సమ్మెబాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ కు మనకు పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పులి నాగేశ్వరరావు, మహేంద్ర, కత్తి మహేష్, శేషమ్మ వెంకటలక్ష్మి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన తాహసిల్దార్‌ను కలిసిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు మండల తాహసిల్దార్‌గా ఇటీవలే బాధ్యతలు చెపట్టిన తాహసిల్ధార్ బి. వేంకటస్వామిని మంగళవారం రాపూరు మండల వైసిపి అధ్యక్షులు పాపకన్ను దయాకర్ రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చెర్మన్, ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థాన పాలకవర్గ మాజీ చెర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డిలు కలసి మండల రెవెన్యూ సమ స్యల గురించి చర్చించారు.

ఆరోగ్యమే మహాభాగ్యం - పోర్ట్ సిఓఓ రాజన్ బాబు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆరోగ్యమే మహాభాగ్యమని ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఓఓ రాజన్ బాబు పేర్కొన్నారు. మంగళవారం అదాని కృష్ణపట్నం పోర్ట్ ఆధ్వర్యంలో గోపాలపురం లోనిసి విఆర్ కాంప్లెక్స్ హాస్పిటల్లో నారాయ హాస్పిటల్ వైద్యుల సహకారంతో మెగా వైద్య శిబి రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ ఉద్యోగులు కార్మికుల ఆరోగ్యమే లక్ష్యంగా పోర్ట్ పని చేస్తుందని అందులో భాగంగానే ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి వైద్య సేవలను అందించారు. అనారోగ్య సమస్యలను ముందుగా గుర్తించి చికిత్స తీసు కోవడం మంచిదన్నారు. ఈ మెగా వైద్య శిబిరంలో సుమారు 265 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, ఈహెచ్ఎస్ హెడ్ వేణుగోపాలరెడ్డి రమేష్ బాబు, రాజేష్ రంజన్, మనోహర్ బాబు, వివిధ విభాగాల హెచ్ ఓడిలు పోర్ట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కథనానికి స్పందన

వార్తకు స్పందించిన విద్యుత్ శాఖ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాద్రిపాలెంలో వ్యవసాయ పొలంలో ప్రమాదవశాస్తూ కరెంటు వైర్ తెగిపడి ప్రమాదంగా ఉన్న సంఘటన అధికారులు దృష్టికి తీసుకు వెళ్లేందుకు విశాలాంధ్ర పత్రిక వార్తను ప్రచురించిన సంగతి అందరికి విధితమే దీనిపై స్పందించిన అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు దీనిపై స్పందించిన స్థానికులు పొంచి ఉన్న ప్రమాదాన్ని బహిర్గతం చేసి అధికారుల దృష్టికి చేరవేసి ప్రమాదం నుండి కాపాడినందుకు .ఎప్పుడు ప్రజల పక్షాన ఉండే విశాలాంధ్రకు ధన్యవాదాలు తెలిపారు.

టీడీపీ తిరుపతి పార్లమెంట్ మైనార్టీ ఉపాధ్యక్షుని పరామర్శించిన మేడా సునీల్

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు స్థానికులు తెలుగు దేశం పార్టీతిరుపతి పార్లమెంట్ మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ముక్తియార్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నారని విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిటి డెవ లప్మెంట్ బోర్డు చైర్మన్, తిరుపతి జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి మేనమామ అయిన మేడా సునీల్ కుమార్ రెడ్డి మంగళవారం సాయంత్రం రాపూరు పట్టణంలోని ముక్తియార్ ఇంటికి వెళ్లి పరామర్శిం చి ఆరోగ్యం గురించి తెలుసుకొని తొందరగా కోలుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండలం జె.సి.యస్ ఇంచార్జి దందొలు లక్ష్మీ నారాయణరెడ్డి, తిరుపతి పార్లమెం టు జిల్లా మైనారిటీ కార్యదర్శిడాక్టర్ ఖాదర్ భాషా, బోమ్మిరెడ్డి వెంకట రమణారెడ్డి, మాదమాల పిచ్చిరెడ్డి, పుట్టంరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

సీఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: సీఎంఓ నుంచి వచ్చిన పిలుపుతో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తాడేపల్లిలో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా సీఎం పలు విషయాలను చర్చించారు. అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి సూచించారు. మనప్రభుత్వం ,విద్య,వైద్యం, సంక్షేమం, ఉపాధి కల్పన, పారిశ్రామిక రంగం ఉద్యోగ, ఉపాధ్యా యులకు ఇలా అన్ని వర్గాలకు పార్టీ చేసిన విశేషమైన సేవలను ప్రజలకు వివరించేలా పనిచేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రజల్లో ఉంటూ పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్కాంగ్రెస్ పార్టీగెలుపే లక్ష్యంగాపనిచేయాలని సూచించారు. దీనితో పాటు వివిధ అంశాల గురించి చర్చించి ఎమ్మెల్సీ కి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తగు సూచనలు చేశారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణ పరిధిలోని జగనన్న సచివాలయ గృహ సారథులు మృతికి చలించిన స్థానిక శాసనసభ్యుడు మానుగుంట మహీధరరెడ్డి మృతులైన గృహ సారథులు కుటుంబాలను చేదోడు వాదోడుగా ఆదుకోవాలనే సదుద్దేశంతో ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. శ్రీనగర్ కాలనీ సచివాలయం గృహ సారథి పారాబత్తిన మాధవరావు, శ్రీరామ కాలనీ సచివాలయం గృహ సారథి కలిశెట్టి బాలకోటయ్య, కేసరి గుంట కాలనీ సచివాలయం గృహ సారథి పొట్లూరి నాగభూషణం, సంతోష నగర్ సచివాలయం గృహ సారథి షేక్ అమీర్ బాషా కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.75 వేలు చొప్పున గృహ సారథులు కుటుంబాలను సందర్శించి జెసియస్ ద్వారా పంపిణీ చేశారు.కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు సూరం.వేణుగోపాల్ రెడ్డి, పాశం కొండయ్య, పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ,సచివాలయం కన్వీనర్లు పిడికిటి శంకర్, షేక్ బాబ్ జాన్, దేవరకొండ ఆదిలక్ష్మి, షేక్ షాహుల్ హమీద్, తలారి ప్రసన్న కుమారి, పార్టీ నాయకులు షేక్ నాసిర్, షేక్ నయీమ్, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లి టీడీపీలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలంమండలంచెముడుగుంటహరిజనవాడనుండి16కుటుంబాలు వైసిపినుండితెలుగుదేశంపార్టీలో చేరిక వేదాయపాలెం సోమిరెడ్డి కార్యాలయంలో మండల తెలుగు యువత కార్యదర్శి వినోద్ ఆధ్వర్యంలో సిద్దికోటి శీనయ్య, యాక్రమాల అశోక్,కోలా శ్రీను, ముత్యాల మనోహర్, గురజాల నిరంజన్, ఉక్కాల పెంచలయ్య, పసల సుకుమార్, కడివేటి నవీన్, నిప్పట్ల మల్లి, పాముల వెంకటేష్ తాటిపర్తి వెంకయ్య, ఉదయగిరి ప్రవీణ్ తదితరులు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు సోమిరెడ్డి అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ మంత్రి కాకాణిచేసే అరాచకాలుసహించలేక యువతతెలుగుదేశంపార్టీలో చేరటం శుభపరిణామం.ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు గుమ్మడి రాజాయాదవ్, మండలకోశాధికారి దొడ్డక అశోక్, గ్రామనాయకులు పాల్గొన్నారు.

ఇసుక దిబ్బలు, కంకర తొలగించండి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :నెల్లూరు బృందావనంలో బాబు ఐస్ క్రీమ్ ఎదురు రోడ్ సిమెంట్ రోడ్ వేయుటకు ఆ రోడ్ చివర పెద్ద పెద్ద ఇసుక, కంకర గుట్టలు తోలి వున్నారు. రోడ్ పని పూర్తి అయినప్పటికీ మిగిలిపోయిన ఇసుక,కంకరనుపనిపూర్తి అయ్యి దాదాపునెలరోజులు దాటినప్పటికి ఇంకా తొలగించలేదు.ట్రాఫిక్ సమస్యతో నగరం స్తంభించి పోతుంటే మరో సమస్య ఆ ఇసుక, కంకర అంతా రోడ్డు మీదకు వచ్చేసి వాహనదారులు స్కిడ్ అయి పడిపోయిప్రమాదాలుజరుగుతున్నవి. ఈ సమస్యనుఇప్పటికి మూడు సార్లు సంబంధితఈ ఈ దృష్టికి తెచ్చినప్పటికి ఫలితం లేదు. కావున వెంటనే తగు చర్యలు తీసుకొని ఆ ఇసుక, కంకర రోడ్ మీద నుంచి తొలగించి ప్రమాదాలను నివారించాలి.

ఐఐటి, జేఈఈ మెయిన్‌లో కృష్ణ చైతన్య విద్యార్థుల హవా..

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఐఐటి జేఈఈ మెయిన్‌లో కృష్ణ చైతన్య విద్యార్థుల హవా మంగళవారంఎన్ టిఏవిడుదల చేసిన జె.ఇ.ఇ (మెయిన్)- 2024 పరీక్షా ఫలితాలలో కృష్ణచైతన్య కళాశాల ఐన్ స్టీన్ క్యాంపస్ విద్యార్థులు అద్భుత మైన విజయాన్ని సాధించారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరంలోని కృష్ణ చైతన్య కళాశాలలో విద్యార్థులు అధ్యాపకులు సంబరాలు జరుపుకున్నారు. కృష్ణచైతన్య విద్యార్థులకు సాటి లేదని మరోసారి నిరూపించారు. ఐన్ స్టీన్ క్యాంపస్ నుంచి %జీ%. హర్షవర్ధన్ జాతీయ స్థాయిలో 99.82 పర్సంటేజ్ సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రతాపనాయుడు జాతీయస్థాయిలో 99.42 పర్సంటైల్ను సాధించారు. సూర్యప్రకాష్ జాతీయస్థాయిలో 97.41 పర్సంటైలు, జ్యోతిర్మయి జాతీయస్థాయిలో 97.06 పర్సంటేజ్ ను సాధించారు.ఒకే క్యాంపస్ నుంచి 95 పర్సంటేజ్ పైగా11 మంది విద్యార్థులు, 90 పర్సంటేజ్ పైన 21 మంది విద్యార్థులు సాధించారు. కృష్ణచైతన్య ఐఐటీ మెడికల్ అకాడమీనుండి ఈ అద్భుత ఫలితాలు సాధించారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను కృష్ణచైతన్య విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ ఆర్వి క్రిష్ణారెడ్డిగా, డైరెక్టర్ రానా ప్రమోద్ రెడ్డి పుష్పగుచ్చాలిచ్చి అభినందించి. సంబరాలు జరుపుకున్నారు ఒక్క నెల్లూరు జిల్లాకు పరిమితమై, ఒకే క్యాంపస్ నుండి ఈ ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని డైరక్టర్లు తెలిపారు. పకడ్బందీ విద్యా ప్రణాళిక, అనుభజ్ఞులైన అధ్యాపక బృందంతో ఈ ఫలితాలు సాధించడం జరిగిందని వారు తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరం నుండి నూతనంగా ప్రారంభిస్తున్న ఎలైట్ ప్రోగ్రాం ద్వారా జాతీయస్థాయిలో టాప్ 100 ర్యాంకులు లోపు కృష్ణచైతన్య కళాశాల విద్యార్థులు కైవసం చేసుకుంటారని డైరక్టర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల డీన్ శిరీష్ బాబు, అకడమిక్ డీన్ రాంగోపాల్ రెడ్డి, అడ్మిన్ డీన్ రమేష్, ప్రిన్సిపల్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

సత్తా చాటిన ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ :మంగళవారం విడుదల అయిన జే.ఈ.ఈ మెయిన్స్ మొదటి సెషన్ ఫలితాలలో కందుకూరు బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఐ.ఐ.టీ, మెడికల్ అకాడెమీ విద్యార్థులు ఎప్పటిలాగే సత్తా చాటారు.మాథ్స్ లో డిస్ట్రిక్ట్ టాప్ మార్క్స్ సాధించిన విద్యార్థులు నజీర్ బాషా (99.43) శ్యామ్ సిద్విలాస్ (97.44) అలాగే మాథ్స్‌లో 90 మార్క్స్ పైన 18 మంది విద్యార్థులు సాధించారు. అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులు..ఏ.శ్యామ్ శిద్విలాస్(93.28), ఎస్కె.నజీర్ బాషా(91.23)యు.బ్రహ్మతేజ (85.75) ఎస్కె.ఆఫ్రిన్ (84.12)ఎంఎల్ యం.వి నేష్యాశ్రీ (83.36) కే .ఏంజెలినా చార్లెస్ (80.20) ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను,ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించిన బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థ ల చైర్మన్ శ్రీ ఉన్నం భాస్కర రావు,కరస్పాండెంట్ బి.వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాల భాస్కర రావు, బి.నరేంద్ర బాబు,ప్రిన్సిపాల్స్ వెంకటేశ్వర్లు,షాహుల్ హమీద్,ఇర్ఫాన్,తదితర ఉపాధ్యాయ సిబ్బంది. అభినందనలు తెలిపారు.

జేఈఈ మెయిన్స్‌లో ఎస్ ఆర్ కళాశాల ప్రభంజనం

విశాలాంధ్ర-ముత్తుకూరు :జేఈఈ మెయిన్స్ ఫలితాలలో మండలంలోని పిడత పోలూరులో ఉన్న ఎస్ ఆర్ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారని కళాశాల చైర్మన్ వరద రెడ్డి తెలిపారు. మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫలితాల్లో అత్యుత్తమంగా ఎన్టిఏ స్కూల్ సాధించిన విద్యార్థులు ఉన్నారు అన్నారు. శివ సాత్విక్ 98.12, చరణ్ తేజ 96.55, లక్ష్మీ యశ్వంత్ 96.41 పెర్సి ఎంటైల్ సాధించారన్నారు. అలాగే హాజరైన విద్యార్థుల్లో 50% మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్ కు క్వాలిఫై అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, జనరల్ మేనేజర్ రాజేంద్రప్రసాద్, డీజీఎం. గోవర్ధన్ రెడ్డి లు విద్యార్థులను అభినందించారు. అలాగే ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రెడ్డి, డీన్ కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్స్ అమరేంద్ర రెడ్డి, జయ ప్రకాష్, సుబ్బారెడ్డి, కిరణ్ కుమార్, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

బద్దెవోలులో సోమిరెడ్డికి ఘన స్వాగతం

విశాలాంధ్ర - మనుబోలు : మనుబోలు మండలం బద్దెవోలు గ్రామంలో మాజీ మంత్రి సోమిరెడ్డికి టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. మంగళవారం బాబు బ్యూటీ భవిష్యత గ్యారింటి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేళ తాళాలు పూల వర్షం డీజేతో తెలుగు తమ్ముళ్లకుఊగి పోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటిన్నర టీఎంసీ ఉన్న కండలేరు నీటిని 200 టీఎంసీ చేయించానన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా కాకాని పండుగ విశిష్టం కింద సాగునూరు ఇవ్వనని చెప్పడం ఆశాస్పదం అన్నారు. తాము పోరాటం వల్లే కండలేరు సిస్టం కింద పదివేల ఎకరాలు పొందుతున్నాయని తెలిపారు. కసాయి శాఖ మంత్రిగా గెలిచి చేసింది శూన్యమని విమర్శించారు. తనపై వాడుతున్న భాష దుర్మార్గమని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి దోచుకోవడానికి సమయం సరిపోవడం లేదని విమర్శించారు. కాబట్టి వేలు గ్రామంలో ఐదు కోట్ల రూపాయలతో తెలుగుదేశం నాయకులు అభివృద్ధి పనులు చేశామని అన్నారు. 2024 ఎన్నికల్లో కాకానీ కు ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయం అన్నారు. సర్వేపల్లి లో తాను విజయం సాధించి పోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు రామకృష్ణయ్య, గాలి రామకృష్ణారెడ్డి, మస్తాన్ నాయుడు, మధు నాయుడు, పచ్చిపాల రామిరెడ్డి ,రాయపాటి కిరణ్, నూనె లక్ష్మయ్య, మహేంద్ర ,సునీల్ రెడ్డి, సివుడు రాజా గౌడ్, చిట్టిబాబు పాల్గొన్నారు.

జగన్ మోహన్ రెడ్డి గిరిజనులను ఉద్ధరించిదేమీ లేదు

- ఉన్న 16 సంక్షేమ పథకాలను కూడా తొలగించాడు

- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య విమర్శ

విశాలాంధ్ర - కావలి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గిరిజనులను ఉద్ధరించినది ఏమీ లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య విమర్శించారు. మంగళవారం కావలి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జి కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాలతో కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా కల్లయ్య మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్లుగా ఈ రాష్ట్రం దుర్మార్గుల పాలైనదని, ప్రతి ఒక్కరు తిరుగుబాటు చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. ఒక్క అవకాశం అనే జగన్ మోహన్ రెడ్డి అభ్యర్ధనను నమ్మి ప్రజలు ఓటు వేసి మోసపోయారన్నారు. జాబ్ క్యాలండర్ లేక నిరుద్యోగులు అర్ధాకలితో ఆలమటించే పరిస్థితి తీసుకొని వచ్చారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అణగతొక్కి, దళిత, గిరిజనులకు ద్రోహం చేసి అవమానపరచి, గుండు గీసి, శవాలు చేసి, డోర్ డెలివరీ చేసి, ఈరోజు పెద్ద అంబేద్కర్ విగ్రహం పెడితే చేసిన పాపాలు పోతాయా? అని ప్రశించారు. ఈ రాష్ట్రంలో వైసీపీ కి దళిత, గిరిజనులు ఓటు వేస్తారా? అని ప్రశ్నించారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులనే గిరిజనులు అడుగుతున్నారు తప్ప, ఇసుక అక్రమ వ్యాపారంలో వాటా అడగడం లేదని, ఋషి కొండలో రెండు సెంట్లు భూమి అడగడం లేదని అన్నారు. గిరిజన హక్కులను కాలరాసిన జగన్ మోహన్ రెడ్డి రాజ్యాంగ బద్దమైన పదవికి ఎలా అర్హుడు అవుతాడని ప్రశ్నించారు. రాష్ట్రంలో 35 లక్షల మంది గిరిజనులు ఉంటే వారికి సంబంధించిన 16 సంక్షేమ పథకాలు రద్దు చేసి, గిరిజనుల కడుపు కొట్టి, జగన్ రెడ్డి గిరిజనులకు ద్రోహం చేశాడన్నారు. రాష్ట్రంలోని గిరిజనులు మొత్తం ఏకమై ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు గుండ్లపల్లి మురళి, శివ, అంబటి కిషోర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం : ఏఈ మధుబాబు

విశాలాంధ్ర -వల్లేటివారిపాలెం : నేడు వలేటివారిపాలెం మండలంలోని నేషనల్ హైవే రోడ్డు పనుల నిమిత్తం 33 కేవీ విద్యుత్ లైన్లు వలేటివారిపాలెం అభయ ఆంజనేయ స్వామి గుడి దగ్గర అడ్డంగా ఉన్నందున వాటిని తొలగించి నూతనంగా నిర్మించిన టవర్ ల మీదకు లైన్‌లు లాగేందుకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుంది. ఇందులో భాగంగా చుండి, అయ్యవారి పల్లి, మాలకొండ,పోలినేనీ చెరువు, గరుకుపాలెం, కాకర్ల పాలెం, వీరన్న పాలెం, రామలింగ పురం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉదయం 7 గంటలు నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగును తదుపరి రైతులకు 9 గంటల కరెంట్ 3 ఫేస్ కరెంట్ ఇవ్వబడును కావున అసౌకర్యానికి విద్యుత్ అధికారులకు, విద్యుత్ సిబ్బందికి సహకరించగలరని విజ్ఞప్తి చేశారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర నెల్లూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.

పనిచేయువలసిన మండలాలు :

నెల్లూరు సిటీ, ఆత్మకూరు రూరల్ . కావలి రూరల్, దుత్తలూరు, వింజమూరు, సీతారామపురం, కొండాపురం, కలిగిరి, దగదర్తి, అల్లూరు, విడవలూరు, కొడవలూరు, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, ఇందుకూరుపేట, పొదలకూరు, కలువాయి, సైదాపురం, వెంకటాచలం, అనంతసాగరం, సంగం, ఎ.ఎస్.పేట, చేజర్ల,

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబర్లు: 8074872332